జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 4 | మార్చి | 2026 ◆ పేజీలు : 3

## కారేపల్లిలో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు

**కారేపల్లి, మార్చి 03, ప్రజాజ్యోతి :** వన్యప్రాణులు, మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని (WWD) పురస్కరించుకొని, మంగళవారం కారేపల్లి రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ

మిగతా 2 లో...




# హనుమా తండా లో మిన్నంటిన రంగు రంగుల హోలీ సంబరాలు



**కల్లూరు మార్చి 03 ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపల్ కేంద్రం చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ స్వగృహం హనుమా తండాలో హోలీ వసంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెడుపై విజయం సాధించిన తరుణం లో కుటుంబ సభ్యులు పిల్లలు పెద్దలు స్నేహితుల ఊరి ప్రజలతో అంబరాన్ని తాకిన ఆనందోత్సవాల నడుమ రంగు రంగుల హోలీ పండుగ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో మోహన్ నాయక్ కల్లూరు మండల మున్సిపల్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ సంస్కృతి ప్రతిబింబించేలా ప్రజలందరూ ఐక్యతతో స్నేహపూర్వకంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ హోలీ పండుగని అని అన్నారు. పూర్వకాలం హోళికా అనే రాక్షసి అంతమొందించి చెడుపై విజయం సాధించిన తరుణంలో ప్రజలందరూ హోలీ సంబరాలు చేసుకోవడం పాటు తిరునాళ్లు, జాతరలు, నిర్వహించటం ఆచారానికి ప్రతీక అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామాల రాజు, ఉబ్బన శ్రీనివాస రావు, యాస శ్రీకాంత్, భూక్య ప్రసాద్, ధారావత్ రవి కుమార్, జంగం నరసింహారావు నారుమళ్ళ రాంబాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# స్నేహశీలి, అజాతశత్రువు ఎంఈఓ ప్రభాకర్

**రిటైర్డ్ ఎంఈఓ ప్రభాకర్ అభినందన సభలో మధిర ప్రెస్ క్లబ్**

**మధిర, ప్రజాజ్యోతి** విద్యారంగంలో,విద్యావ్యవస్థలో ఆయన అందరివాడు అజాతశత్రువు స్నేహశీలి అనే పేరు వారి సొంతం మధిర ఎంఈఓ గా బాధ్యతగా అంకితభావంతో పని చేసి మధిర ప్రాంత ప్రజల గుండెల్లో అందరివాడిగా స్నేహశీలిగా అజాతశత్రువుగా గుర్తింపు తెచ్చుకున్నారు మధిర ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ వై ప్రభాకర్ గారు అని

మిగతా 2 లో...




# ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం

- **జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక**
- **యూనియన్లకు అతీతంగా వేడుక**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్, జూనియర్ విలేకరులు, జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ కేక్ ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ,సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం, టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి




శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ తో పాటు గెంటెల కుమార్,ఎలుగోటి వెంకట్, కప్పల మధు, నల్ల రాకేష్,జిల్లెల్ల మల్లేష్,షేక్ సోనియా,చిన్నంశెట్టి రాంబాబు, బుర్ర శ్రీనివాస్ కళ్యాణం, ప్రగాని గోపీచంద్, షేక్ నాగుల్ మీరా,వేల్పుల జ్యోతి,శీలం కరుణాకర్ రెడ్డి, గౌరవరపు జగదీష్ శ్రీనివాస్,మొగిలి నాగేశ్వరరావు,దునక శ్రీనివాసరావు, మద్దెల చిన్ని, టి.బిక్షం, నీరుడు రాంబాబు, పాగ యోనా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

## కారేపల్లిలో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు.

(మొదటి పేజీ తరువాయి... )

శాఖ అధికారులు మాట్లాడుతూ, భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని, వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞతో కారేపల్లి లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎపాఫ్రోడిటస్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆయేషా కుదూసియా, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి చక్రవర్తి, పి. కిషోర్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష, వీరన్న ,పద్మ ,సైదా ,గాంధీ , పుష్పలత ,నాగరాజు , సిద్ధారావు బాపయ్య, కవిత, ఆఫీస్ సిబ్బంది క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహశీలి అజాతశత్రువు ఎంఈఓ ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి... )

మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి,అరుణ్ సీనియర్ జర్నలిస్టు వార్త స్టాఫ్ రిపోర్టర్ శ్రీ రామోజు యోగేష్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరస్తు కళ్యాణ మండపంలో ప్రైవేటు విద్యాసంస్థల అధ్యక్షులు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ ప్రభాకర్ అభినందన సభ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ కమిటీ మాట్లాడుతూ మధిర ప్రాంతంలో విద్య వ్యవస్థ పై తనదైన ముద్ర వేసుకొని ప్రాంత ప్రజలకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వారి సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని 15 సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా ఎంఈఓ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందాలని వారు కొని ఆడారు. అనంతరం వారి సన్మాన కార్యక్రమం లో మధిర ప్రెస్ క్లబ్ తరపున శాలువాతో ప్రభాకర్ గారు వారి సతీమణి తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ చారులత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ సభ్యులు పవన్, భాస్కర్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కాంప్లెక్స్ మరమ్మతులకు గ్రామసభ ఆమోదం



**కారేపల్లి, మార్చి 3, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లో గల పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి మరమ్మతులు చేపట్టేందుకు గ్రామసభ ఆమోదం తెలిపింది. మంగళవారం ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్డులోనే కాంప్లెక్స్ షాపింగ్ ను సర్పంచ్ ఇస్లావత్ రాజు, వార్డు సభ్యులు బొగ్గరపు ముఖర్జీ పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి షెటర్లు, రిపేరు, భవనానికి సంబంధించిన మరమ్మతులు చేపట్టేందుకు పరిశీల చేయడం జరిగిందని సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు ముఖర్జీ తెలిపారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

# అశోక్ మరణం దురదృష్టకరం

- కుటుంబానికి తీరనిలోటు.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం వైరా: మార్చి 3 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన మద్దిని రామారావు కుమారుడు అశోక్ ఆకస్మిక మరణం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మంగళవారం ఆయన భౌతిక గాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిన్న వయసులోనే అశోక్ దుర్మరణం చెందటం బాధాకరమని ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు అర్ధాంతరంగా మరణించడంతో కుటుంబ వేదన తీర్చలేనిదన్నారు. కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే సానుభూతిని తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు టిపి సిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు



వైరా మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం సీతారాములు, యువజన నాయకుడు పమ్మీ అశోక్, కాంగ్రెస్ నాయకులు సీతారాములు, టిడిపి నాయకులు చెరుకూరి చలపతి, సురేందర్, నాయకులు పోటు మధు, కన్నెగటి నగేష్ మోత్కూర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ వాది దేవరపల్లి గోపయ్య మృతి

- పార్థివ దేహాన్నికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**కల్లూరు మార్చి 03: ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి గోపయ్య (97) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. రైతు కుటుంబంలో జన్మించిన గోపయ్య ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతో ప్రారంభించారు. కాంగ్రెస్ శ్రేణులు ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లింగాల గ్రామానికి చేరుకొని గోపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు దేవరపల్లి పరమేశ్వర రావు, మంగపతిలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాపం కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ, యర్ర బోయిన పల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, లింగాల మాజీ గ్రామ మహిళా సర్పంచ్ దేవరపల్లి అరుణ యర్ర బోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు అర్జున్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవల్లి దిద్యాలు, భాగం ప్రభాకర్ చౌదరి, మద్దినేని లోకేష్, తక్కెళ్ళపాటి ప్రసాదు, మద్దినేని శ్రీనివాసరావు, మద్దినేని గోపాలరావు, సాంబశివరావు దేవరపల్లి భాస్కరరావు, మట్టూరి వెంకట్రావు, మునిగంటి బాబు, తాళ్లూరి రామారావు, సామినేని వెంకటేశ్వరరావు, మేకల సురేష్, ఇబ్రహీం, ఉబ్బన ప్రభాకర్, మునిగంటి నరసింహారావు, దేవరపల్లి శ్రీనివాసరావు, మట్టూరి రామారావు, వార్డు మహిళా సభ్యురాలు మానుకొండ పద్మ కరుణాకర్ బానిస సోమయ్య, సురేష్ లింగాల కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెంకటసాయి నగర్ లో ఘనంగా హోలీ వేడుకలు



**కారేపల్లి, మార్చి 3, ప్రజాజ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీలో గల శ్రీ వెంకట సాయి నగర్ లో హోలీ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున కామ దహనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం.. చిన్నారులు , యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు పులుముకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడంతో శ్రీ వెంకట సాయి నగర్ లో అందరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం, వారికి సెలవు దినం కావడంతో.. మంగళవారమే హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీ వెంకట సాయినగర్ అధ్యక్ష కార్యదర్శులు జి రాంబాబు, ఈసం భాస్కర్, చాందావత్ లక్ష్మణ్, చందాబాత్ నాగేష్, పొడెం రాజు, శంకర్, లక్ష్మణ్, రామారావు, ఈశ్వర్, నాగేశ్వరరావు, దుర్గయ్య, రామ కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీ లో పనిచేస్తున్న డిఎల్ఆర్ కార్మికులను అక్కడే కొనసాగించాలి

- ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** సెంట్రల్ సెక్రటరీ, మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు జె వి ఆర్ ఓసీ లో పనిచేస్తున్న డి ఎల్ ఆర్ కార్మికుల ను యధావిధిగా అక్కడే కొనసాగించాలని ,ఐ.ఎన్.ట.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ వినతి .జేవిఆర్ ఓసి ప్రారంభమైన కొత్తలో ఇక్కడ డిఎల్ఆర్ గా పని చేస్తున్న కొంపల్లి, కిష్టారం,రేజర్ల భూములు అన్ని కూడ జేవిఆర్ఓసి కి అప్పట్లో ఓబులు త్యాగం చేశారని, ఆ భూములు ఇచ్చినప్పుడు భూమినిర్వుతులకు 2007 సంవత్సరం నుండి జీవన ఉపాధి గా డీఎల్ఆర్ ఉద్యోగాలను కంపెనీ వీరికి కల్పించారు కాబట్టి, అప్పటినుంచి ఇప్పటివరకు భూములు ఇచ్చిన కుటుంబాలు మొత్తం కూడా ఈ ఉద్యోగాల మీదనే ఆధారపడి బతుకుతున్నారు. ఇప్పుడు వీరికి డి ఎల్ ఆర్ ఉద్యోగాలు లేవని చెప్తే భూములు ఇచ్చిన కుటుంబాలు మొత్తం కూడా రోడ్డు మీద పడతాయి. కావున ఇంత ముందులాగనే వీరికి డి ఎల్ ఆర్ గా ఉద్యోగాలను యధా స్థానం లో కొనసాగించాలని మట్టా దయానంద్ కి వినతి పత్రం అందజేశారు. మట్టా దయానంద్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారికి వీలైనంత తొందరలో తెలియచేసి సమస్యను పరిష్కరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్ఆర్ ఇంచార్జ్ మురళీకృష్ణ, సెంట్రల్ సెక్రటరీ రామారావు, ఐవీ రెడ్డి గాలి వెంకటేశ్వర్లు,రాము,షాట్రాక్ బాబు,వీరబాబు,సురేష్, ప్రభాకర్, రాము, ప్రసాద్, రాజేష్,సుభాని, రవి గోపి,తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు ఫాగింగ్ ప్రారంభించిన సర్పంచ్ నంద్రు అశ్విని

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో దోమల నివారణకు దోమల మందు ఫాగింగ్ కార్యక్రమంను ప్రారంభించిన ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ యొక్క ఇంటి పరిసరాలను మరియు ఇంటి ముందు ఉన్న కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని ఇంటి పరిసరాలను చెత్త, ఇతర వ్యర్ధాలు లేకుండా ఉండేలాగా వ్యక్తిగత బాధ్యత తీసుకొని మన గ్రామంను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ షేక్ శాబాష్,వార్డు సభ్యులు గౌసియా బేగం దేవరకొండ ప్రభాకర్ ,షేక్ హుస్సేన్ సూరంశెట్టి రాజేష్ షేక్ మున్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ మైసూర్ దేశపోగు రోశయ్య దేశపోగు కిషోర్, షేక్ అన్వర్ ,నంద్రు రాజా కామిశెట్టి శివ , షేక్ మాబు , సాదే గోపి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు

- ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గత నెల ఫిబ్రవరి 21 వ తారీఖు నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ మరి తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసింది ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగింది అని తెలిపారు.దేశంలో ఉన్నట్టు వంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన,అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది



అని తెలిపారు.అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, స్త్రీలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి,అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ ఆధానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి చట్టపైనటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటలపాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు.ముఖ్యంగా స్వాతంత్రం రాకమందు స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అవశ్యకత,నాయకత్వం ఎలా ఉంది అనేటువంటి అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింది. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కె టి ఆర్ కు లేదని అనవసర ఆరోపణలు చిల్లరగా మాట్లాడటం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.

# ఘనంగా జరిగిన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి వార్షికోత్సవ వేడుకలు




**మధిర ప్రజా జ్యోతి** సివిఆర్ కళావేదిక పై పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి వార్షికోత్సవ వేడుకలు హెచ్ఎం తోట నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎమ్ఓ పెసర ప్రభాకరరెడ్డి హాజరైనారు .మధిర మండలంలో ఏకైక పీఎం శ్రీ హై స్కూల్, మడుపల్లి అని తెలియజేశారు. పిఎం శ్రీ స్కీం ,సౌకర్యాలను నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ జిల్లాలో అగ్రగామి గా ఉండాలని ఆయన కోరారు .ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఎక్స్పోజర్ విజిట్, ఇండస్ట్రియల్ విజిట్ లను డీఈవో శ్రీమతి చైతన్య జై ని కూడా ప్రశంసించిన విషయం గుర్తు చేశారు. అతిథుల ప్రసంగాల అనంతరం విద్యార్థులకు నగదు బహుమతులు ,గేమ్స్ మరియు స్పోర్ట్స్ బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా మడపల్లి గ్రామం నుండి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్స్ పిల్లి సునీత ,వేమిరెడ్డి లక్ష్మి తులసి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏఏపిసి చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి ,ఆంజనేయ స్వీట్ అధినేత నాగండ్ల వెంకటప్రసాదరావు, చెరుకూరు వెంకటేశ్వరరావు (సివిఆర్ చిట్స్ హైదరాబాద్ ),తోటమాల ఇఫ్రాయిమ్ ,నీలం వెంకటేశ్వర్లు, పంగా శేషగిరి ,పిల్లి మోజేష్, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, చింతలనాగవేణు, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరాచారి, బూసా కోటేశ్వరరావు, కంచిపోగు ఆదాము, పైడిపల్లి కిషోర్, జ్యోతిర్మయి, శైలజ ,సంధ్యాలక్ష్మి, శర్మ ,కృష్ణమూర్తి, రామచంద్రరావు, శ్రీదేవి, మాధవరావు పిడి, ఓ ఎస్ సీత , విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను బాగా అలరించాయి. నాగరాజు, కళ్యాణ్, సుకుమార్ లు కొరియోగ్రాఫర్లుగా వ్యవహరించారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంఈఓ ప్రభాకర్ గారి పదవి విరమణ సన్మానోత్సవ సభ





**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల ఎంఈఓ వై.ప్రభాకర్ గారి పదవి విరమణ సన్మాన సభ స్థానిక దెందుకూరు రోడ్ లోని శ్రీరస్తు కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించబడింది. మధిర డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ వై ప్రభాకర్ గారిని ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను పలువురు పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధీర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ,మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ , సీనియర్ వైద్యులు వాసిరెడ్డి రామనాధం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. మధిర డివిజన్ ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షుడు భట్ల పెనుమర్తి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కరస్పాండెంట్లో భారత్ స్కూల్ అధినేత శీలం వెంకట రెడ్డి నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు ,శ్రీనిధి స్కూలు కరస్పాండెంట్ బి అంజన్ బాబు, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ కరస్పాండెంట్ మేడం సిస్టర్ మేరీ థామస్ అండ్ ప్రిన్సిపాల్ ఆన్ బేబీ ఠాగూర్ కరెస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి , మధీర డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రధాన కార్యదర్శి జల్ల కృష్ణారావు కోశాధికారి కాంతాల శ్రీనివాసరావు దెందుకూరు శారద పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ఎర్రుపాలెం ఎస్ వి అకాడమీ అధినేత మిర్యాల శ్యాం ప్రసాద్ శ్యామ్, వివేకానంద స్కూల్ నిర్వాహకులు చంద్రశేఖర్ జీవి అకాడమీ డీన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి

- చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి.



**నేలకొండపల్లి, మార్చి 3 ప్రజా జ్యోతి :** యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రధమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టు ను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని. పేర్కొన్నారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలనిఆకాంక్షించారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. యువత మొత్తం కు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు కు సహకరించిన రాధాకృష్ణమూర్తి ని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

# మంచి నీటి సమస్య పరిష్కరించిన భీమవరం సర్పంచ్



**వేంసూరు మార్చి 3 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలం భీమవరం గ్రామంలో సర్పంచ్ వంట్లా రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు భీమవరంలోనే ఎస్సీ కాలనీలో ఉప్పునూరు భాస్కరరావు ఇంటి వద్ద ఉన్న హ్యాండ్ బోర్ రిపేర్ చేయించడం జరిగింది.అక్కడి కాలనీ వాసులు మాకు మంచి నీళ్లు ఇబ్బంది ఉందని సర్పంచ్ కు తెలియజేయగానే హ్యాండ్ బోర్ రిపేర్ చేయించారు ప్రజా సమస్య పరిస్కారం చేస్తున్న సర్పంచ్ రమేష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మూగ జీవానికి వైద్యం అందించిన విజయ్

- మానవత్వానికి నిదర్శనం లక్ష్మీకాంతారావు



**సత్తుపల్లి మార్చి03(ప్రజా జ్యోతి)** మానవత్వానికి నిదర్శనంగా,పద్మనాభుని లక్ష్మీకాంతారావు కాగా, ప్రాణాపాయస్థితిలో ఉన్న మూగ జీవానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన విజయ్ కుమార్ సమాజంలో నిలువెత్తుగా, నిదర్శనంగా నిలిచారు. వివరాలు ఇలా... కాకర్లపల్లి రోడ్ లో గల పద్మనాభుని లక్ష్మీకాంతారావు కిరాణా షాపులో సోమవారం సాయంత్రం చిన్న వానరం పిల్ల కరెంట్ షాక్ గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుచున్నది. గమనించిన కిరణా షాప్ యజమాని దానిని తన గదిలోకి తీసుకొచ్చి,క్రింద మ్యాట్ వేసి, దానికి కొంచెం ఆహారం ఏర్పాటు చేశారు. తెల్లవారి గమనించిన కాంతారావు వానరం ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో,వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ చేపల విజయ్ కుమార్ కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన విజయ్ వానరానికి వైద్యం అందించి, ఆహారాన్ని అందించి,ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినారు. మూగ జీవానికి ఉచితంగా వైద్యం అందించి ప్రాణాలు కాపాడడం పట్ల పలువురు వారిని అభినందించారు. నాకెందుకులే అని అనుకుంటే ఆ మూగ జీవ ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. ఇద్దరు వ్యక్తులు కలిసి చేసిన పనికి ఒక ప్రాణాన్ని నిలబెట్టిన వారు అయినారు. ఏది ఏమైనా మానవత్వం బ్రతికే ఉన్నది అనటానికి ఇదే నిదర్శనం.